వేలంలో లడ్డూకు డిమాండ్

- పలు మండపాల్లో లడ్డూ వేలం పాటలో పాల్గొన్న భక్తులు
- లంబోదరుడిని సాగనంపిన నిర్వాహకులు
- ముగిసిన వినాయకుల నిమజ్జనాలు

బోయిగూడ ఐడీహెచ్‌కాలనీలో చాంపియన్స్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన వేలం పాటలో రూ.లక్షా 80 వేలకు వినాయకుడి లడ్డూను గెలుచుకున్న విజేత చిలుక మధుకర్, కుటుంబ సభ్యులు
– బన్సీలాల్‌పేట్

ఎస్ఆర్‌నగర్‌లోని శ్రీవెంకటేశ్వర వెల్ఫేర్ అసోసియేషన్ గణేశ్ మండపంలో జరిగిన లడ్డూ వేలం పాటలో స్థానికులు రవియాదవ్ రూ.1.65 లక్షలకు దక్కించుకున్నారు.
- అమీర్‌పేట్

అభినవ్‌గౌడ్‌కు గణపతి లడ్డూను అందజేస్తున్న మండప నిర్వాహకులు

ఇందిరానగర్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వేలంలో లడ్డూ దక్కించుకున్న శ్యాం కుటుంబ సభ్యులు

చిలకలగూడలో ఏర్పాటు చేసిన వినాయక స్వాగత వేదిక ద్వారా స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ నాయకులు

తౌటం గంగాధర్‌కు లడ్డూను అందజేస్తున్న షైనింగ్ స్టార్ యూతవ అసోషియేషన్ ప్రతినిధులు

సికింద్రాబాద్‌లోని గణపతి ఆలయంలో అన్నదానంలో పాల్గొన్న ఆలయ సూపరింటెండెంట్ నారాయణమూర్తి

సికింద్రాబాద్, సెప్టెంబర్ 18: వినాయక లడ్డూ వేలం పాటకు మంచి ఆదరణ లభించింది. 11రోజుల పాటు పూజల అనంతరం వేలంలో యువతే ఎక్కువగా పాల్గొనడం విశేషం. సికింద్రాబాద్ పార్సిగుట్టలో ఎంసీఎచ్‌కాలనీలో గణేశ్ నిమజ్జనాలు ఘనంగా జరిగాయి. అవిజ్ఞా ఫ్రెండ్స్ అసోసియేషన్ 20కిలోల లడ్డూను రూ.80 వేలకు లండన్ విద్యార్థిని (తెలంగాణ అమ్మాయి) రాగిరి రుచితగౌడ్ దక్కించుకుంది. ఆమె అన్నయ్య రాగిరి అభినవ్‌గౌడ్‌కు లడ్డూ అందజేశారు. ఇందిరానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ లడ్డూ వేలంలో రూ.3లక్షల 15వేలకు నగరపు శ్యాం కుటుంబసభ్యులు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో దినేశ్, కనకరాజు, శ్రీనివాస్, మధు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం రాత్రి చిలకలగూడ మున్సిపల్ గ్రౌండ్స్ ఎదురుగా బీఆర్ఎస్ నాయకులు స్వాగత వేదికను ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు ఆదేశాలతో ఆయన తనయుడు రామేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో వినాయకులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో గరికపాటి చంద్రశేఖర్, అశ్విన్ కుమార్, రాజేశ్, బాలాజీ, రవి బాలాజీ, కిరణ్, సరోజిని, అర్చన, విజయ్, వసీం తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుట్ట: అడ్డగుట్టలో షైనింగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి లడ్డూ వేలం పాటలో స్థానిక వ్యాపారవేత్త తౌటం గంగాధర్ రూ.81 వేలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ నిర్వాహకులు గెల్లు ఉదయ్‌యాదవ్, పెద్దోళ్ల శ్రీధర్, మహేశ్, నరేశ్ పాల్గొన్నారు.

సికింద్రాబాద్ వారాసిగూడ ఎల్ఎన్ నగర్‌లో మంగళవారం విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న శ్రీగణేశ్ కల్చరల్ అసోసియేషన్(ఎస్‌జీసీఏ) సభ్యులు

లడ్డూ వేలం అనంతరం గణేషుడి నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు, నిర్వాహకులు

నిమజ్జనానికి తరలించేముందు లాల్‌బజార్‌లో గణనాయకుడికి పూజలు నిర్వహించిన భక్తులు

క్రీడలు సమైక్యతకు స్ఫూర్తిగా నిలుస్తాయి

జింఖాన మైదానంలో నిర్వహించిన ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో క్రీడాకారులతో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

కంటోన్మెంట్, సెప్టెంబర్ 18: క్రీడలు సమైక్యతకు స్ఫూర్తిగా నిలుస్తాయని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా బెంగాలీ హ్యాండ్ మేడ్ జ్యూవెల్లరీ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జింఖానా గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఒకరోజు ఏడో ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల సందర్భంగా వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న వారంతా ఒకేచోట కలుసుకోవడం ఎంతో సంతోషమని అన్నారు. అనంతరం విజేతలకు క్యాష్ ప్రైజ్‌తో పాటు మెమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కిరణ్మయి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు శ్రీహరి, కిషోర్, అసోసియేషన్ అధ్యక్షుడు సుమీర్ ఆల్ దార్, సభ్యులు పబ్బా ప్రకాశ్, కాబూల్ హుస్సేన్, అబూ తాహెర్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి బ్యాటరీ సైకిల్ అందజేత

దివ్యాంగుడికి బ్యాటరీ సైకిల్ అందజేస్తున్న బీజేపీ నాయకులు

అడ్డగుట్ట, సెప్టెంబర్ 18: ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం జనగాం జిల్లాకు చెందిన సతీశ్ అనే దివ్యాంగుడికి బీజేపీ నాయకులు రూ.45 వేల విలువ చేసే బ్యాటరీ సైకిల్‌ను అందజేశారు. వికలాంగుల రిజర్వేషన్‌ను మూడు నుంచి నాలుగు శాతానికి పెంచిన ఘనత ప్రధాని మోదీదేనని వారు అన్నారు. కార్యక్రమంలో అఖిల భారత వికలాంగుల హక్కుల ప్రతినిధి శ్రీనివాస్, బీజేపీ నాయకులు హంసరాజు, ఉదయ్‌కుమార్ శివలింగం, కళావతి, వేణు పాల్గొన్నారు.

పీజీ డిప్లామా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ ఫలితాలు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 18: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పీజీ డిప్లామా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

కలుషిత నీటి సమస్యను పరిష్కరించాలి

డీఎన్ఎంకాలనీలో స్థానికులతో డాక్టర్ కోట నీలిమ

అమీర్‌పేట్, సెప్టెంబర్ 18: సనత్‌నగర్ డీఎన్ఎంకాలనీలో నల్లాల ద్వారా మురుగు నీటితో కలిసి నీటి సరఫరా అవుతుండడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ బుధవారం కాలనీలో పర్యటించారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పైపులైన్లలో కలుషిత నీటి ప్రదేశాన్ని గుర్తించేందుకు జలమండలి అధికారులు పొజిషన్ కెమెరా ద్వారా తీసుకుంటున్న చర్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు అధికారులు చేస్తున్న కృషిని అభినందించారు. స్థానికుల నీటి అవసరకాల కోసం అప్పటి వరకు జలమండలి ఉచిత ట్యాంకర్లను సమకూర్చాలన్నారు. డీఎన్ఎంకాలనీలో మరిన్ని ప్రాంతాల్లో కలుషిత నీరు సరఫరా జరుగుతున్నట్టు ఫిర్యాదులు అందుతున్నాయని, అధికారులు ఈ దిశగా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

నాణ్యత పాటించని హోటల్ యజమానికి రూ.10వేల జరిమానా

బండ్లగూడ,సెప్టెంబర్ 18 : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాణ్యత ప్రమాణాలు పాటించని హోటల్‌పై కార్పొరేషన్ అధికారులు దాడులు నిర్వహించి రూ. 10వేల జరిమానా విధించారు. హైదర్‌షాకోట్‌లోని శ్రీరమణ ఫుడ్ కోర్టును అధికారులు తనిఖీ చేసి నాణ్యత పాటించడం లేదని గుర్తించారు. ఈ సందర్భంగా కమీషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ హోటల్ యజమానులు నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే హోటళ్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నరేశ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వేశ్వరయ్య సేవలు చిరస్మరణీయం

మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వీవీజే నాగేందర్‌రావు, తదితరులు

అడ్డగుట్ట, సెప్టెంబర్ 18: భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ప్రస్తుత ఇంజినీర్లు ఆదర్శంగా తీసుకోవాలని జెడ్‌సీఈటీఐ ప్రిన్సిపాల్ వీవీజే నాగేందర్‌రావు అన్నారు. విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని ఇంజినీర్స్ డే వేడుకల్లో భాగంగా బుధవారం దక్షిణ మధ్య రైల్వే ఇంజినీర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో లాలాగూడలోని జోనల్ రైల్వే సివిల్ ఇంజినీరింగ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ నాగేందర్‌రావు అసోసియేషన్ సభ్యులతో కలిసి విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య ఇంజినీర్‌గా దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని నేటి తరం ఇంజినీర్లు రాణించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు దికొండ పద్మనాభం, ప్రధాన కార్యదర్శి వై.లోకేశ్వర్, అయిలయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్, శ్యామ్, రమేశ్, రవీందర్, శ్రీరాములు, మల్లేశం, వేణుమాధవ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'ఢిల్లీ పీఠాన్ని దక్కించుకునేందుకు బీజేపీ కుట్రలు'

హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 18: ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు బీజేపీ కుట్రలు పన్నుతున్నదని, ఆమ్‌ఆద్మీ పార్టీకి చెందిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను కేంద్రం రాజకీయంగా ఇబ్బందులకు గురిచేస్తున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వీఎస్ బోస్ బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. కేజ్రీవాల్‌పై ఢిల్లీ ప్రజలకున్న అభిమానంతో బీజేపీ కుట్రలు ఎంతమాత్రం ప్రభావం చూపడం లేదన్నారు. ఈడీ,సీబీఐ లాంటి సంస్థలను ప్రయోగించి అక్రమంగా కేసులు నమోదు చేయించి కేజ్రీవాల్‌ను ఇబ్బందులు పెట్టాలని కుటీల ప్రయత్నాలను కేంద్రం చేస్తుందన్నారు. మద్యం ఆరోపణల కేసులో జైలుకు వెళ్లిన కేజ్రీవాల్ బెయిల్‌పై బయటకు వచ్చి ప్రజల ఆమోదంతోనే తిరిగి తాను సీఎం పదవి చేపడతానని ప్రకటించి నిజాయితీని చాటుకున్నాడని పేర్కొన్నారు. బీజేపీ నీచ రాజకీయాలను వీడి ప్రజా సంక్షేమం కోసం పని చేయాలని ఆయన ఈ సందర్భంగా హితవు పలికారు.

గుర్తు తెలియని యువతి మృతదేహం లభ్యం

మణికొండ, సెప్టెంబర్ 18: నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని యువతి మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్సింగి నెమలి ఫామ్‌హౌ స్ సమీపంలోని గండిపేట చెరువు లో గుర్తుతెలియని మృతదేహం ఉన్న ట్లు స్థానికులు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా 25-30 సంవత్సరాల యువతి మెరూన్ కలర్ టాప్, క్రీం కలర్ లెగ్గిన్ ధరించి మెడ లో తాయత్తు ధరించి ఉందని, ఆ తయాత్తుపై ముస్లింలకు సంబంధించిన చిహ్నం ఉందన్నారు. మృతదేహం గుర్తు పట్టలేనంతగా మారిపోయిందన్నారు. సుమారు 10-15 రోజుల క్రితమే వరదలో కొట్టుకొచ్చి ఉండవచ్చునని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఆచూకీ తెలిసిన వారు 8712568 341, 9490617189 నంబర్లలో సంప్రదించాలని పోలీసులు కోరారు.

సనత్‌నగర్ హనుమాన్ ఆలయంలో బుధవారం హుండీ లెక్కింపు జరిగింది. 170 రోజులకు హుండీల ద్వారా రూ. 11,11,466ల ఆదాయం సమకూరింది. కార్యక్రమాన్ని ఆలయ ఈవో ఎ.శ్రీనివాస్‌రాజు, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీదేవి, ఆలయ ముఖ్యఅర్చకులు పరాశరం రవీంద్రాచార్యులు, ఆలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. **- అమీర్‌పేట్**

అధ్యాత్మిక సాధన 'ఫాలూన్ దఫా'

వివరాలు వెల్లడిస్తున్న సుబ్రహ్మణ్యం

ఖైరతాబాద్, సెప్టెంబర్ 18 : మానవుడి జీవితాన్ని సంస్కరించుకునే అధ్యాత్మిక సాధనే 'ఫాలూన్ దఫా' అని సాధన ప్రచార వలంటీర్లు పి. సుబ్రహ్మణ్యం, ప్రేమ్‌నివాస్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం వారు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. 'ఫాలూన్ దఫా' విద్యను 1991లో లీ హుంగ్ జీ అనే వ్యక్తి చైనాలో విస్తృతపరిచారని, ఏడేండ్లలో చైనాలో ఈ సాధన చేసే వారి సంఖ్య పది శాతానికి పెరిగిందన్నారు. ఆధాత్మిక సాధన ద్వారా అందరి ఆరోగ్యాలు బాగుపడ్డాయని పేర్కొన్నారు. అయితే తమ మందుల వ్యాపారాలు దెబ్బతింటాయన్న ఉద్దేశంతో ఆ దేశంలో దీనిపై ఆంక్షలు విధించారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 114 దేశాల్లో ఈ సాధన చేస్తున్నారని, సాధనకు సంబంధించిన పుస్తకాన్ని 60 దేశాల్లో ప్రాంతీయ భాషల్లో తర్జుమా చేశారని వారు పేర్కొన్నారు.

ఓయూలో విద్యార్థుల మధ్య ఫ్లెక్సీ 'వార్'

- ఎన్ఎస్‌యూఐ, ఏబీవీపీ నాయకుల మధ్య ఘర్షణ
- పలువురు విద్యార్థులకు గాయాలు



గాయపడిన వారిని పరామర్శిస్తున్న ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, విద్యార్థి నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 18: ఇటీవలి కాలంలో ప్రశాంతంగా ఉన్న ఓయూలో విద్యార్థుల మధ్య ఫ్లెక్సీ 'వార్' తీవ్ర ఉద్రిక్త వాతావరణానికి దారితీసింది. ఒక వర్గం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు మరో వర్గం వారు తొలగించడంతో ప్రారంభమైన వివాదం దాడులకు కారణమైంది. చివరికి ఈ ఘటనలో ముగ్గురు విద్యార్థి నాయకులకు గాయాలయ్యాయి. మరోవైపు వివాదంపై సాధారణ విద్యార్థులు అధికారుల తీరును తప్పుబడుతున్నారు. వర్సిటీలో ఎటువంటి పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకూడదని గతంలో ప్రకటనలు జారీ చేసిన అధికారులు కొన్ని రోజులు ఆరంభశూరత్వం ప్రదర్శించారని మండిపడుతున్నారు. ఫ్లెక్సీల ఏర్పాటులో అధికారులు కచ్చితమైన నిబంధనలు పాటిస్తే ఈ పరిస్థితి వచ్చేదే కాదని విద్యార్థులు వాపోతున్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్‌యూఐ నాయకులు ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీలను ఏబీవీపీ నాయకులు తొలగించి, ప్రధాని మోదీ జన్మదిన ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. దీంతో ఆగ్రహించిన విద్యార్థి నాయకులు దీనిపై ఏబీవీపీ నాయకులను ప్రశ్నించారు. మంగళవారం రాత్రి ప్రారంభమైన గొడవ దాడులకు దారితీసింది. ఈ దాడిలో తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఎం శ్రీకాంత్‌యాదవ్, చందు, వికాస్ గాయపడ్డారు. గాయపడిన వారు ఓయూ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు గాయపడిన వారిని ప్రాథమిక చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మరోవైపు ఈ ఘర్షణకు తమ సంఘానికి ఎటువంటి సంబంధం లేదని ఏబీవీపీ నాయకులు స్పష్టం చేశారు. వినాయక నిమజ్జనం సందర్భంగా సాధారణ విద్యార్థులు ఫ్లెక్సీలు కట్టి నృత్యాలు చేస్తుండగా ఎన్ఎస్‌యూఐ నాయకులు అడ్డుకున్నారని చెప్పారు. దీంతో ఆగ్రహించిన విద్యార్థులు ఫ్లెక్సీలను చింపి, సదరు విద్యార్థులపై దాడి చేశారని ఆరోపించారు. గాయపడిన విద్యార్థులను పలువురు కాంగ్రెస్ నాయకులు, విద్యార్థి నేతలు బుధవారం పరామర్శించారు.

రైల్వే ట్రైన్ మేనేజర్ల సమస్యల పరిష్కరానికి కృషి

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 18: దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యాలయంలో బుధవారం సికింద్రాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో రైల్వే ట్రైన్ మేనేజర్ల సమావేశం జరిగింది. రైల్వే ట్రైన్ మేనేజర్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు యూనియన్ నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమానికి దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రస ంగించారు. ట్రైన్ మేనేజర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, రైల్వే కార్మికులందరికి యూనియన్ అండగా ఉంటుందన్నారు. సమావేశంలో డివిజన్ వ్యాప్తంగా ఉన్న దాదాపు 100 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ ఉదయభాస్కర్, సికింద్రాబాద్ డివిజనల్ కోశాధికారి నరసింహారెడ్డి, నాయకులు చరణ్‌నాయక్, తరుణ్‌కుమార్, అరుణ్‌సింగ్, సులేమాన్, బెల్లి కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు కె.శ్రీనివాస్

పుట్‌పాత్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఖైరతాబాద్, సెప్టెంబర్ 18 : ఖైరతాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి పుట్‌పాత్‌పై మృతిచెందాడు. ఏఎస్ఐ శ్రీరాములు తెలిపిన వివరాల ప్రకారం.. షాదన్ కళాశాల వద్ద పుట్‌పాత్‌పై గుర్తుతెలియని వ్యక్తి విగతజీవిగా పడి ఉన్నాడు. స్థానికుల సమాచారం మేరకు అక్కడకు చేరు కుని పరిశీలించిన పోలీసులు ఆ వ్యక్తి మృతిచెందినట్లు నిర్ధారించారు. గత 15 రోజులుగా పుట్‌పాత్‌పైనే ఉంటూ యాచిస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించామన్నారు. మృతుడు సుమారు 70 ఏండ్ల వయస్సు కలిగి నీలి రంగు ట్రాక్ ప్యాంటు, పచ్చ, నీలి రంగు జర్కిన్ ధరించి ఉన్నట్లు పేర్కొ న్నారు. ఆచూకీ తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలని సూచించారు.